క్లుప్తంగా

రేపు ద్వారకాతిరుమలకు పాదయాత్ర

కొయ్యలగూడెం: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పుట్టినరోజు పరిష్కరించుకుని ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రానికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు తెలిపారు. ఈనెల 22వ తేదీ ఆదివారం కోటగిరి జన్మదినం సందర్భంగా 10 కిలోమీటర్లు మేర ×అభిమాన పాదయాత్ర× చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కామవరపుకోట నుంచి ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభం అవుతుందని వైఎస్సార్ సీపీ శ్రేణులు, కోటగిరి విద్యాధరరావు అభిమానులు తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

చింతలపూడి: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు పుట్టినరోజు పురస్కరించుకుని ఈనెల 22న తలపెట్టిన ద్వారకాతిరుమలకు పాదయాత్రను జయప్రదం చేయాలని ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావాలని ఎంపీ శ్రీధర్‌బాబు పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు కామవరపుకోట వీరభద్రస్వామి ఆలయంలో నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్, నాయకులు ఎస్.రమేష్‌రెడ్డి, తాడిపర్తి రాజు, చందా శేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

ద్వారకాతిరుమల: గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే తలారి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో తన దృష్టికొచ్చిన సమస్యలను ఏ మేరకు పరిష్కరించారంటూ పలు శాఖల అధికారులను ప్రశ్నించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్తేనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఎంపీడీవో తిరుపతిరావు, తహసీల్దార్ పి.సతీష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీల చైర్‌పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవాలి

ద్వారకాతిరుమల: దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని చేపట్టిందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. శుక్రవారం ద్వారకా తిరుమలలో నిర్వహించిన నా భూమి నా దేశం కలశ యాత్రకు ఆయన హాజరు కాగా, ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను చేత పట్టుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతిపై ఐటీడీఏ పీవో సమీక్ష

పోలవరం రూరల్: మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం.సూర్యతేజ అధికారులతో సమీక్షించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌ల పురోగతిపై ఆరా తీశారు. అలాగే మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను అధికారులు పీవోకు వివరించారు. సమావేశంలో తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీవో జి.శ్రీను, మండల వ్యవసాయాధికారి ఎం.రాంబాబు, ఏపీఎం బెజవాడ శ్రీను, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, మండల పరిషత్ ఏవో సీహెచ్ శ్రీనివాసబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా సీఎం జగన్

లింగపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నదాతలకు అండగా నిలుస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శుక్రవారం మండలంలోని నరస్నపాలెం గ్రామంలో రూ .21 లక్షల 80 వేల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ రైతులను నాడు–నేడు ఆదుకున్నది వైఎస్ కుటుంబమేనన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా సాగులో నష్టపోతే పంటల బీమా ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించేలా సీఎం జగన్మోహనరెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి, సర్పంచ్ కూరపాటి రత్తయ్య, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ సాయిబాబు పాల్గొన్నారు.

పేదలకు వరం ఆరోగ్య సురక్ష

చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని నరసన్నపాలెం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ పేదలందరికీ వైద్యం అందించేందుకే సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భోగోలు సర్పంచ్ తాడేపల్లి శాంతరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, పార్టీ నాయకులు రావి కొండయ్య, పి.వేమన రెడ్డి, కె.రఘు, యలమంచి సత్తిబాబు, మండలపు నరిసింహరావు, ఎం.సుమన్ పాల్గొన్నారు.

యర్రంపల్లిలో..

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణజ్యోతి కోరారు. మండలంలోని యర్రంపల్లి సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ కొమ్ము ఆగ్నేసు అధ్యక్షతన వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, ఎంపీటీసీ అగ్నిపర్తి మేరమ్మ, ఉప సర్పంచ్ జంగా చెన్నకేశవరెడ్డి, ఎంఈఓ -2 కిరణ్ బాబు, ఈఓపీఆర్డీ విక్టర్‌బాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ వైద్యం

ద్వారకాతిరుమల: ప్రతి ఒక్కరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని తిరుమలంపాలెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. తొలుత ఎమ్మెల్యే తలారి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. పలువురికి ఆరోగ్య సురక్ష కిట్లను ఆయన పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి అంగన్‌వాడీలను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్, ఎంపీటీసీ ఆకుర్తి సత్యనారాయణ, సొసైటీ చైర్‌పర్సన్ భోగరాజు చిన్ని, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ పాల్గొన్నారు.



లింగపాలెం: నరసన్నపాలెంలో మందుల కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



ద్వారకాతిరుమల: తిరుమలంపాలెంలో కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి



జంగారెడ్డిగూడెం: శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



జంగారెడ్డిగూడెం రూరల్: పుట్లగట్లగూడెంలో మందులను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్



కొయ్యలగూడెం: రాజవరంలో రోగులకు మందుల కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

చరిత్రలో లిఖించదగ్గ కార్యక్రమం

జంగారెడ్డిగూడెం: ప్రపంచ చరిత్రలో లిఖించదగ్గ కార్యక్రమాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష ఒకటని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక త్రివేణి కళాశాలలో జరిగిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఒక అద్భుతమైన కార్యక్రమం అని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. శిబిరంలో 458 మంది వైద్య సేవలు పొందినట్లు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కంచర్ల వాసవీ రత్నం, ఉభయ గోదావరి జిల్లాల బూత్ కమిటీల కన్వీనర్ బీవీఆర్ చౌదరి, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, కమిషనర్ పి.భవానీ ప్రసాద్ పాల్గొన్నారు.

పుట్లగట్లగూడెంలో..

జంగారెడ్డిగూడెం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. మండలంలోని పుట్లగట్లగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆమె వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైఎస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, తహసీల్దార్ స్లీవ్ జోజి, ఎంపీడీవో కె.విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం

కొయ్యలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి తెలిపారు. శుక్రవారం రాజవరంలో సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ఎంపీపీ గంజిమాల రామారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఊహించిన దాని కన్నా వైద్య శిబిరంలో ఎక్కువ మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. తహసీల్దార్ పాశం నాగమణితో కలిసి పలు కౌంటర్లను ప్రారంభించి ప్రజాప్రతినిధులతో కలసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వార్యన ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను ప్రారంభించారు. ఉప సర్పంచ్ అనంతల సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు కొండేటి చింతయ్య, తమ్మిర్చి బ్రహ్మన్న, ఈవో సీహెచ్ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంబటి సరస్వతి పాల్గొన్నారు.

నేడు జంగారెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

జంగారెడ్డిగూడెం: స్థానిక 7వ సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక త్రివేణి కళాశాలలో జరిగే ఈ కార్యక్రమానికి ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మిలు ముఖ్యఅతిధులుగా హాజరుకానున్నారు.

నేడు కొయ్యలగూడెంలో ఎమ్మెల్యే బాలరాజు పర్యటన

కొయ్యలగూడెం: పోలవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ శాసన సభాపక్ష కమిటీ చైర్మన్ బాలరాజు శనివారం కొయ్యలగూడెంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు కొయ్యలగూడెం (పరింపూడి) సచివాలయం–4 పరిధిలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారు. అనంతరం కన్నాపురం రోడ్డులోని శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొంటారు. తదుపరి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరుకానున్నారు. తర్వాత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

శ్రీనివాసపురంలో కుట్టు మిషన్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం రూరల్: చేతి వృత్తి పనుల్లో ప్రావీణ్యత సాధించి ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు పయనించాలని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ బాబ్జి చేతుల మీదుగా కుట్టు మిషన్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు పోల్నాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మినరల్ వాటర్ పంపిణీ ప్రారంభం

చింతలపూడి: మండలంలోని చింతంపల్లి, సీతానగరం పంచాయతీల్లో ఇంటింటికీ మినరల్ వాటర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం చింతంపల్లిలో సర్పంచ్ రామకృష్ణారావు, సీతానగరంలో సర్పంచ్ గాయం మల్లీశ్వరి మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోద్రేజ్ ఆగ్రోవిట్ సంస్థ సహకారంతో ఒక్కో పంచాయతీకి సుమారు నాలుగున్నర లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ట్యాంక్, ఎలక్ట్రికల్ వాహనం సమకూర్చినట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయానికి అనుగుణంగా మినరల్ వాటర్ పంపిణీని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ హెచ్ఆర్ వి.నాగప్రవీణ్, సీతానగరం ఎంపీటీసీ కలకొండ రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం

ద్వారకాతిరుమల: చదువుల తల్లి సరస్వతీ దేవిగా క్షేత్ర దేవత శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారు, అలాగే స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలోని ఆలయంలో కొలువైన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం కావడంతో అమ్మవార్లు ఈ ప్రత్యేక అలంకరణలో భక్తులను కటాక్షించారు.

అమ్మవార్ల ఆలయాలు కిటకిట

మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవార్ల ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, తూర్పు వీధిలోని గంగానమ్మ ఆలయం వద్ద నెలకొల్పిన దుర్గమ్మ ఉత్సవ మూర్తులకు కమిటీ సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. అలాగే క్షేత్ర దేవత శ్రీ కుంకుళ్లమ్మ ఆలయంలో చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారి ఉత్సవ మూర్తికి అర్చకులు, పండితులు విశేష కుంకుమ పూజలు చేశారు. ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు సతీమణి భాగ్యలక్ష్మి అమ్మవారి వద్ద పూజలో ఉంచిన పుస్తకాలు, పెన్నులను చిన్నారులకు పంపిణీ చేశారు.

సర్వస్వతీ దేవిగా అమ్మవార్లు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గ్రామ దేవత శ్రీ గంగానమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సుమారు 600 మంది విద్యార్థులు సరస్వతీ పూజ చేశారు. మూలా నక్షత్రం పురస్కరించుకుని శ్రీ ముత్యాలమ్మ సన్నిధిలో సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల ఆధ్వర్యాన పూజలు జరిగాయి. నూకాలమ్మ ఆలయంలో అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) ఆధ్వర్యాన చిన్నారులతో సామూహిక సరస్వతీ పూజ చేయించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులు, పారిశ్రామిక వేత్త గోపాల్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహా సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాతు శ్రీమన్నారాయణ(మాతు రాజా), లక్ష్మీశ్యామల దంపతులు పూజాధికాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ తడికిమళ్ళ రామతారకం పర్యవేక్షించారు. విజయదుర్గ అమ్మవారు సరస్వతీ దేవీ అవతారంలో పూజలందుకున్నారు. ప్రధాన అర్చకుడు సుదర్శనం వేణుగోపాలాచార్యులు బాలబాలికలతో సరస్వతీ పూజ చేయించినట్లు ఆలయ శాశ్వత కమిటీ అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. జంగారెడ్డిగూడెం హైస్కూల్ వద్ద ఉన్న కనకదుర్గమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో పూజలందుకున్నారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు.



ద్వారకాతిరుమల: కుంకుళ్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు, వేద పండితులు



కొయ్యలగూడెం: వీణా వాణిగా దర్శనమిచ్చిన శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ

ధర్మాజీగూడెంలో..

లింగపాలెం: ధర్మాజీగూడెంలోని కనకదుర్గమ్మ, శివాలయాల్లో అమ్మవార్లు శ్రీ సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లకు విశేష పూజలు, పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. స్థానిక శివాలయంలోని కనకదుర్గమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు అయిలూరి ఈశ్వర ప్రసాద శర్మ భక్తులతో పూజలు చేయించారు.

వీణా వాణిగా కనకదుర్గమ్మ

కొయ్యలగూడెం: శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కనకదుర్గమ్మ వీణా వాణి అలంకరణతో సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం తిథి కావడంతో మండల వ్యాప్తంగా ఉన్న అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యర్రంపేటలోని ఉమాదేవికి పెన్నులను హారాలుగా కూర్చి సరస్వతీ దేవిగా అలంకరించారు. రామదేవత అంకాలమ్మ ఆలయంలో చిన్నారులతో మహిళా భక్తులు అక్షరాభ్యాసం చేయించారు. కొయ్యలగూడెం, బయ్యనగూడెం, కన్నాపురంలోని కనకదుర్గమ్మ సరస్వతీ దేవిగా, వాసవీ కన్యకా పరమేశ్వరి కాత్యాయనీ దేవిగా పూజలు అందుకున్నారు. ఆయా ఆలయాల వద్ద తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

బాటగంగానమ్మ ఆలయంలో..

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం బాటగంగానమ్మ ఆలయంలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ కఠారి సీతారాంబాబు, కల్పన దంపతులు, ఆలయ ట్రస్టీ సభ్యుడు గోలి సూర్యచంద్రారెడ్డి దంపతులు ఉభయ దారులుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో సామూహిక సరస్వతీ పూజలు చేయించారు. అర్చకుడు దత్త ఫణి శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముప్పన సత్తిరెడ్డి, ఉపాధ్యక్షుడు కఠారి వీర్రాజు, సభ్యులు పాల్గొన్నారు.

పోలవరంలో..

పోలవరం రూరల్: పోలవరం కార్మెల్ పురంలో కనకదుర్గమ్మ అమ్మవారిని సరస్వతీ దేవి అలంకరణలో పూజించారు. మూలా నక్షత్రం అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో మహిళలు సామూహిక సరస్వతీ పూజలు, లలితా సహస్ర నామ పారాయణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

టి.నరసాపురంలో.

టి.నరసాపురం: శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రం శుక్రవారం అమ్మవార్లను సరస్వతీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టి.నరసాపురం కనకదుర్గమ్మ ఆలయంలో, కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయాల్లో సామూహిక సరస్వతీ పూజలు చేశారు. లలితా సహస్ర నామ పారాయణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు.

కుక్కునూరులో..

కుక్కునూరు: దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుక్కునూరు శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని సరస్వతీ దేవి అవతారంలో అలంకరించారు. మూల నక్షత్రం కావడంతో చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో..

బుట్టాయగూడెం: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలంలోని అమ్మవార్లను మూల నక్షత్రం పురస్కరించుకుని సరస్వతీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. రెడ్డిగణపవరంలో కొలువై ఉన్న కనకదుర్గమ్మ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో విద్యార్థులతో సరస్వతీ పూజలు చేయించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు.

అంజన్నను దర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్



జంగారెడ్డిగూడెం రూరల్: జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న ఈవో

జంగారెడ్డిగూడెం రూరల్: గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని శుక్రవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ దర్శించుకున్నారు. ఈవో ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వేదాశీర్వచనాలు పలికారు. అనంతరం పద్మశ్రీ,, ప్రసాద్ దంపతులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదం అందజేశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ గుబ్బల సత్యవేణి, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారిని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. తొలుత ఆలయ కమిటీ చైర్మన్ రాజాన పండు, సభ్యులు జెడ్పీ చైర్‌పర్సన్‌కు స్వాగతం పలికారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న రెండు వార్డు వలంటీర్ పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ ఉమెన్ –1, బీసీ–బి మెన్ –1 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 28న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా
- వడ్లపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

కామవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి సాధించడం సాధ్యమని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్లపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన పథకాలు వివరిస్తూ బ్రోచర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అందిన నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి పొంది సంతృప్తిగా ఉన్నారన్నారు. మరల రానున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు మిడతా రమేష్‌బాబు, నానాది సాగర్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, దేవరపల్లి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వడ్లపల్లిలో బ్రోచర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం

చింతలపూడి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శుక్రవారం వీకేఎం ఫంక్షన్ హాల్‌లో వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లకు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం మండల సచివాలయ కన్వీనర్ త్సల్లా బత్తుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే విషయంపై గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం కోసం రాష్ట్రంలో 2.38 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని కలిసి అభివృద్ధి పనులపై అవగాహన కల్పించాలని గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌లకు సూచించారు.